# అల్లరి

ALLARI

## పెద్దల మాట



ప్రతి పౌరుడూ హక్కులను మాత్రమే కోరుకుంటూ, బాధ్యతలను విస్మరిస్తే.. అరాచకం తప్పదు.

**- మహాత్మా గాంధీ.**

## జతచేయండి



**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## హిందీ కథ

# ఎట్లెరుక?

...✍ పత్తిపాక మోహన్

మన నస్రుద్దిన్ ఓపారి ఏదో పనివడి అడివి అవుతలున్న ఊరికి వోయిండు. ఆ ఊరికి పోవుడు.. ఆ పేరు ఇనుడు అదే తొలుత! అక్కడ మనోనికి ఎవలు ఎర్కలేదు. ఏం జెయ్యాలెనో సుత తొయ్యలేదు. ఎట్లయితే అట్లయిందని ఊరు మొదట్లనే కానచ్చిన దుకాణంలకు వోయిండు. అది ఒక వడ్లాయినెది. దుకాండ్లకు సొచ్చుకచ్చిన నస్రుద్దిన్‌ను సూశి, గిరాకి అచ్చిందనుకొని.. ''సలాం'' అంట అన్నడు. మనోడు గుడ.. ''వాలెకుం అస్సలాం!'' అంట జెప్పి.. ''నేను మీ దుకాణ్లకు అచ్చేటప్పుడు నన్ను సూశినవా!?'' అంట అడిగిండు. అయినె గిట్లెందుకు అడుగుతుండో అర్థం గాకున్న.. ''అవు! సూశిన!'' అంట అన్నడు. ''అట్లనా!? నన్ను ఇంతకు ముందెప్పుడన్న నీ దుకాణంల, మీ ఊర్ల సూశినవా!?'' మల్ల అడిగిండు నస్రుద్దిన్. ''లేదు.. ఎన్నడు సూడలేదు!'' అంట మల్లన్నడు దుకాణపాయినె. ''అట్లనా! మరి అట్లయితే అది నేనేనని నీకెట్ల ఎరుక?'' అంట మల్లడిగిండు మనోడు. గా మాటలిని.. 'ఈనెవడ్రా నాయినా!?' అంట ఏం జెప్పాల్నో దెల్వక.. తల్కాయమీది జుట్టంత పీక్కున్నడు దుకాణపాయినె. మీకు ఎర్కయిందా!?



## చెప్పుకోండి

- అంగట్లో అమ్మేది కాదు. తక్కెడలో తూచేది కాదు. ఆలోచించడానికి ఆధారమైనది. అది లేకుంటే మనిషేకాదు?

  **- మెదడు.**

- పొంచిన దెయ్యం.. పోయిన చోటికల్లా వస్తుంది?

  **- నీడ**

- వానొస్తే పడగ విప్పు! ఎండొస్తే పడగ విప్పు! గాలి వేస్తే గడ గడ వణుకు?

  **- గొడుగు**

## జతచేయండి



_inosaur



_rum

**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## మీకు తెలుసా?



ప్రపంచంలోని చాలా ప్రాంతాల్లో సన్నిహితులు ఎదురైతే కరచాలనం చేస్తారు. మరీ దగ్గరివాళ్లయితే.. కౌగిలించుకుంటారు. అయితే, జపాన్‌లో మాత్రం బహిరంగ ప్రదేశాల్లో ఇలా ఒకరినొకరు హత్తుకోకూడదట. ఎంత దగ్గరివారైనా సరే.. ఒక అడుగు దూరంలో నిల్చొనే మాట్లాడాలి. ఇది.. జపాన్‌లో రూల్!

## పద్యం - భావం

**కులకాంత తోడ నెప్పుడుఁ**
**గలహింపకు, వట్టి తప్పు ఘటియింపకుమీ**
**కలకంఠి కంట కన్నీ**
**రొలికిన సిరి యింటనుండ నొల్లదు సుమతీ!**

**తాత్పర్యం :** చీటికిమాటికీ భార్యతో గొడవలు పెట్టుకోవద్దు. ఆమెపై లేనిపోని నేరాలను ఆరోపించకూడదు. ఉత్తమ ఇల్లాలి కంటి నీరు కిందపడితే.. ఆ ఇంట్లో సంపద తరిగిపోతుంది. అంటే.. సంపద, సౌఖ్యం పోయి, దారిద్ర్యం వస్తుంది.